
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 376 | హైదరాబాద్ | సోమవారం | 30 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-






- ‘పింక్ పవర్ రన్ 2024’కు ముఖ్యఅతిథిగా హాజరైన సిఎం

## మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలం

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 29:** మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం సంతోషంగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. మహిళా సాధికారత కోసం రాష్ట్రప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తోందని వివరించారు. సుధారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ‘పింక్ పవర్ రన్ 2024’ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీఠవేస్తోందని అన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు సుధారెడ్డి పౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, సంక్షేమం కోసం మరిన్ని హాస్పిటల్స్ నిర్మించడంతోపాటు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేస్తామని అన్నారు. మనమంతా కలిసి రాష్ట్ర మహిళలకు ఆరోగ్యకరమైన, మరింత సాధికారత గల భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు సుధారెడ్డికి సిఎం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పింక్ పవర్ 5కె, 10కె రన్‌లో గెలుపొందిన వారికి సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో



- వారికి స్ఫూర్తిదాయక, ప్రోత్సాహక సమాచారం కావాలి
- ‘మన్ కీ బాత్’లో ప్రధాని మోదీ
- ఈ కార్యక్రమానికి పదేళ్లు అన్న ప్రధాని

## జనానికి సకారాత్మక కథనాలే ఇష్టం

**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 29:** ప్రజలు సకారాత్మక పరిణామాలు, స్ఫూర్తిదాయక, ప్రోత్సాహక కథనాలను ఇష్టపడుతున్నట్లు తన నెలవారీ రేడియో కార్యక్రమం ‘మన్ కీ బాత్’ సూచించిందని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం స్పష్టం చేశారు. రేడియో కార్యక్రమం తాజా ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, ఈ ప్రసారం పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజల కృషి, సామాజిక అంశాల గురించి మోడీ ‘మన్ కీ బాత్’లో ప్రస్తావిస్తుంటారు. దీనిని ‘భావోద్వేగపూరిత’ ఎపిసోడ్‌గా మోడీ అభివర్ణిస్తూ, ఈ కార్యక్రమం భారత స్ఫూర్తికి ప్రతీకగా నిలిచే, దేశ సంఘటిత బలాన్ని ప్రదర్శించే విశిష్ట వేదికగా మారిందని పేర్కొన్నారు, దీని సందేశాన్ని ప్రజలకు చేరువ చేస్తున్నందుకు ఆయన మీడియాకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానాంశం ఉత్కంఠ కలిగించేదిగా లేకుంటే లేదా ప్రతికూలంగా ఉంటే ప్రజలు దృష్టి పెట్టరన్న అపోహ ఉందని, అయితే, ‘మన్ కీ బాత్’ వారు సకారాత్మక సమాచారం కోసం ఆత్రుతతో ఉంటారని సూచించిందని మోడీ తెలిపారు.జనానికి సకారాత్మక విషయాలు, ప్రేరణ కలిగించే ఉదాహరణలు, ప్రోత్సాహక కథనాలను ఇష్టపడతారని ఆయన చెప్పారు. ‘భారత్‌లో తయారీ’ కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదని

వివరాలు 2లో

## మూసీ బాధితుల ఇళ్లకు రక్షణ కవచంలా నిలబడతాం: హరీశ్ రావు



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 29:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నగరంలోని హైదర్శకోటలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం పర్యటించారు. మూసీ బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. “రేవంత్ రెడ్డి సుద్దపూస లెక్క మాట్లాడుతున్నాడని ఫైరయ్యారు. కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కుంటలో ఉంది. సర్వే నంబర్ 1138 రెడ్డికుంటలో సీఎం ఇల్లు ఉంది. అతని తమ్ముడి ఇల్లు FTLలో ఉంది. ముందు మీ ఇండ్లు కూల్చుకోండి తర్వాత పేద ప్రజల దగ్గరికి రండి. మీకో న్యాయం పేద ప్రజలకు ఒక న్యా యమా??. మీరు ధైర్యంగా ఉండండి.. ఆత్మవిశ్వాసాన్ని కోల్పో వద్దు.. ఈ ప్రభుత్వం మీ ఇల్లు ముట్టుకోకుండా మేమే ఒక రక్షణ కవచం లాగా నిలబడతాం. బుల్డోజర్ వచ్చినా, జేసీబీ వచ్చినా ముందు మమల్ని ఎత్తాలి తప్ప.. మీ ఇళ్లను ఎత్తనిచే ప్రశ్నే లేదు” అని అన్నారు.

## కూల్చివేతలన్నీ హైడ్రాకు ముడిపెట్టవద్దు



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 29:** కూల్చివేతలన్నీ హైడ్రాకు ముడిపె ట్టవద్దు అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సంగారెడ్డి మల్కాపూర్ చెరువులో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని తెలిపారు. వాటికి హై్ర డాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ రోజు రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంగారెడ్డిలో హెూంగార్డు గాయపడి చనిపోతే... హైడ్రా బలి తీసుకుందనడం సరికాదని అన్నారు. సంగారెడ్డి కూల్చివేతల్లో హెూంగార్డ్ చనిపోయింది హైడ్రా వల్ల కాదని రం గనాథ్ చెప్పారు.మరోవైపు... మూసీ పరివాహక ప్రాంత బాధితుల దగ్గరకు రేపు(సోమవారం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లనున్నారు. రేపు 4గంటలకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి మొదట రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని హైదర్ గూడలో పర్యటించనున్నారు. అనంతరం అత్తాపూర్‌లోని కిషన్ బాగ్ ప్రాంతాల్లోని మూసీ ప్రాజెక్ట్‌లతో కలవనున్నారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి కన్నుమూత




## తమిళనాడు డిప్యూటీ సీఎంగా ఉదయనిధి..




## త్వరలోనే ఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం


: మంత్రి పొన్నం



**తెలంగాణవీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 29:** త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి టీజీ ఆర్టీసీలో మూడు వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కరీ ంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో రీజియన్‌కు కేటాయించిన 35 సూపర్ లగ్జరీ ఎలక్ట్రికల్ బస్సులను సంస్థ వైస్ చైర్మన్, ఎండీ సజ్జనార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి సభలో మంత్రి మాట్లాడారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు.అందులో భాగంగా డీజీల్ భారాన్ని తగ్గించుకోవడంతోపాటు కాలుష్య రహితం కోసం వచ్చాయన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

## - ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్



**తెలంగాణవీణ/హైదరాబాద్, 29:** భాగ్యనగరంలో ఆకాశం ఒక్కసారిగా మేఘావృతం అయింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురు స్తోంది. రాజేంద్రనగర్, అత్తాపూర్, బండ్లగూడలో, గండిపేట, మణికొండ, నార్సింగి, కాటేదాన్ సహా పలు ప్రాంతాల్లో వాన దంచికొడుతోంది. మరికాసేపట్లో నగరంలోని చాలా ప్రాం తాలకు వర్షం విస్తరిస్తుందని హైదరా బాద్ వాతావరణ శాఖ తెలి పింది. శేరిలింగంపల్లి, మియా పూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హై టెక్ సిటీ, ఫిలిం నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా అనేక ప్రాంతాల్లో ఇప్పటికే భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఐటీ కారిడర్‌లో ట్రాఫిక్ స్తంభించింది. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో రాబోయే రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది. సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉన్న ద్రోణి.. తమిళనాడు మీదుగా రాయలసీమ వరకు విస్తరించి ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఇవాళ పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, కరీంనగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వివరి ంచింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది.

## 8 మంది రెబల్స్‌పై బీజేపీ వేటు



## ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి కన్నుమూత



**తెలంగాణవీణ/ హైదరాబాద్, 29:** తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంట్లో విషాదం నెలకొంది. ఉత్తమ్ కుమార్ తండ్రి పురుషోత్తమ్ రెడ్డి ఆదివారం ఉదయం కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో పురుషోత్తమ్ తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. పురుషోత్తమ్ రెడ్డి పార్థివ దేహానికి మంత్రి సీతక్క నివాళులర్పించడంతో ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంతాపం తెలిపారు. పురుషోత్తమ్ రెడ్డి సేవలను స్మరించుకోవడంతో పాటు ఉత్తమ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హైదరాబాద్ లోని మహాప్రస్థానం శ్మశాన వాటికలో ఆదివారం సాయంత్రం పురుషోత్తం రెడ్డి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## నేడు బిజెపి 24 గంటల రైతు దీక్ష



**తెలంగాణవీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 29:**రైతు హామీల సాధన దీక్ష చేపడుతున్నట్లు బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని, ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 30 ఉదయం నుంచి అక్టోబరు 01 ఉదయం వరకు 24 గంటల పాటు హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద రైతు హామీల సాధన దీక్ష చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష చేస్తున్నామని ఆయన వెల్లడించారు. అన్నం పెట్టే అన్నదాతలకు అండగా నిలవాలని, రైతు దీక్షను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సాధన దీక్షలో ఎమ్మెల్యేలు, ఎంపిలు, కేంద్రమంత్రులు, పార్టీ పదాధికారులు, ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## మహిళల ఆరోగ్యమే కుటుంబాలకు బలం

(మొదటి పేజీ తరువాయి)

నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పిఎసి ఛైర్మన్ అరికపూడి గాంధీ, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరయ్యారు. మారథాన్‌లో పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు : ఎం.ఇ.ఐ.ఎల్, సుధా రెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 3,5,10కిలో మీటర్ల మారథాన్‌లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. బ్రెస్ట్ (రొమ్ము) క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ రన్ నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభమైన మారథాన్ ఓల్డ్ ముంబయి జాతీయ రహదారి, ఐఎస్‌బీ రోడ్, టిఎన్‌ఓ కాలనీ మీదుగా కొనసాగి తిరిగి స్టేడియంకి చేరింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది పిల్లల, పెద్దల వరకు అందరూ గులాబీ రంగు దుస్తుల్లో ముస్తాబై పక్షి రూపంలో భారీ మానవహారంగా ఏర్పడి గిన్నిస్ వరల్ రికార్డులో చేరేందుకు ప్రయత్నించారు. యువత ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంది.

## జనానికి సకారాత్మక కథనాలే ఇష్టం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోడీ తెలిపారు. ప్రతి రంగంలో ఎగుమతులు పెరుగుతున్నాయని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)లో పెరుగుదల దాని విజయానికి తార్కాణమని ఆయన నొక్కిచెప్పారు. అది స్థానిక ఉత్పత్తిదారులకు ఎంతో ఉపయుక్తం అయిందని ఆయన తెలిపారు. మోడీ ఇటీవలి తన యుఎస్ పర్యటనను ప్రస్తావిస్తూ, సుమారు 300 పురాతన వస్తువులు భారత్‌కు తిరిగి రావడం గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నారని చెప్పారు. తమ వారసత్వ సంపద గురించి ప్రజలు గర్వంగా భావించసాగుతున్నప్పుడు ప్రపంచం కూడా వారి మనోభావాలను గౌరవిస్తుంటుందని మోడీ తెలిపారు. తన ప్రభుత్వం అధికారంలో ఉన్న గడచిన పది సంవత్సరాల్లో వివిధ దేశాల నుంచి అధిక సంఖ్యలో పురాతన కళాఖండాలు భారత్‌కు తిరిగి చేరుకున్నాయని ఆయన తెలియజేశారు, మోడీ ఈ కార్యక్రమంలో 'స్వచ్ఛ భారత్' పథకం విజయం గురించి ప్రధానంగా ప్రస్తావించారు. తన జీవితం పొడుగునా పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాముఖ్యం ఇచ్చిన మహాత్మా గాంధీకి ఆ పథకం గొప్ప నివాళి అని ఆయన శ్లాఘించారు.'అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నది. దానిని ప్రజా ఉద్యమంగా మలచినవారిని కొనియాడవలసిన సందర్భం అది. దాని కోసం తన జీవితాన్ని అంతా అంకితం చేసిన మహాత్మా గాంధీకి అది సరైన నివాళి కూడా' అని మోడీ పేర్కొన్నారు. గాంధీజీ జయంతి అక్టోబర్ 2న జరగనున్నది. 'తగ్గించు, తిరిగి వాడు, పునరుపయోగించు' సూత్రం గురించి ఇప్పుడు మాట్లాడుకుంటున్నారని ఆయన చెప్పారు. వర్ష రుతువులో దేశంలో పుష్కలంగా వర్షాలు కురియడంతో, నీటి సంరక్షణకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో చేస్తున్న కృషిని మోడీ ప్రస్తావించి ఆ ప్రక్రియను శ్లాఘించారు.

# హైడ్రా పేరుతో పేదల బతుకులతో కాంగ్రెస్ ఆటలాడుతోంది:బండి సంజయ్

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 29:** హైడ్రా బుల్డోజర్లు ముందు మా బిజెపి నేతలు, కార్యకర్తల మీద నుండి వెళ్ళాలని, ఆ తర్వాతే పేదల ఇళ్ల వద్దకు వెళ్తాయని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుల్డోజర్లతో యుద్ధవాతావరణాన్ని సృష్టించి పేదల ఇళ్లపైకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తాము ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాగానే హైడ్రాపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. బిజెపి పేదలకు అండగా ఉంటుందని అన్న బండి సంజయ్ హైడ్రా పేరుతో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల జీవితాలతో ఆటలాడుతకుంటోందని విమర్శించారు. హైదరాబాద్‌లోని బర్కత్‌పురా బిజెపి సిటీ సెంట్రల్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా పక్వాడ ఫోటో ఎగ్జిబిషన్‌ను రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్,తదితర నేతలు కలిసి ఆదివారం బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఒకటి రెండు రోజుల్లో హైడ్రాపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. హైడ్రా పాపం కాంగ్రెస్‌కు తగులుతుందనిఅన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్ళు కూల్చడమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చుక్కలు చూపిస్తుందని మండిపడ్డారు. పట్టాలు, లింకు డాక్యుమెంట్లు, గ్రామ పంచాయితీ అనుమతి ఉన్నా



పట్టించుకోకుండా కూల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా వల్ల ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కూడా దెబ్బతింటున్నందున, ఇప్పటికైనా ప్రభుత్వం సమీక్ష చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బతిందని, హైడ్రా వల్ల తెలంగాణ అధోగతి పాలైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.**హైడ్రా, ప్రభుత్వ తీరు మారడం లేదు,....** హైడ్రా పేరిట పేదల బతుకులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందని బండి సంజయ్ మండిపడ్డారు. నిన్నామొన్నటి వరకు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలోని ఇళ్లను కూల్చిన ప్రభుత్వం ఇప్పుడు మూసీ ప్రక్షాళన పేరిట ఆ నదీ పరీవాహక ప్రాంతాల్లోని ఇళ్లను కూల్చేందుకు కుట్ర పన్నుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని బీజేపీ నాయకులను దాటిన తర్వాతే కూల్చివేతల జోలికి వెళ్లాలని హెచ్చరించారు. హైడ్రా విషయంలో ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. మరోవైపు గ్రామాల్లోని సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించడం లేదని ఆ మొత్తాలను వెంటనే చెల్లించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఎలా మోసం చేసిందో, కాంగ్రెస్ కూడా అదే స్థాయిలో మోసం చేస్తోందని మండిపడ్డారు.**అక్టోబర్ 2న స్వేఛ్ఛ సేవా అభియాన్...** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 2 వరకు పలు కార్యక్రమాలు చేస్తామని రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తెలిపారు. ప్రధాని పుట్టిన రోజు కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే రక్తదాన శిబిర కార్యక్రమాలు చేశామని, హెల్త్ క్యాంపుల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు ఖాదీ వస్త్రాలను ధరించే కార్యక్రమాలను చేపడతామని ఆయన చెప్పారు. దేశాన్ని నరేంద్ర మోదీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి రోజు స్వేచ్ఛ సేవా అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు.

# సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

**- అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణకు గురి కావొద్దు - కలెక్టర్ అనుమతితోనే తహశీల్దార్ల పై కేసులు నమోదు చేయాలి - రెవెన్యూ ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్ - తహశీల్దార్ల బదిలీలపై త్వరలో ఉద్యోగ సంఘాలతో సమావేశం - ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తాం - 33 జిల్లాల తహశీల్దార్లతో రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖాముఖి**

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 29:**తెలంగాణ ప్రజల సంక్షేమం.. వారికి మేలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట నల్సార్ యూనివర్సిటీలో 33 జిల్లాల తహశీల్దార్లతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఇందులో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ భూమిని కాపాడుకుందామన్నారు. ఎవరు ఆక్రమణ చేయకుండా చూసుకోవాలన్నారు. రెవెన్యూ



ఉద్యోగులకు ట్రైనింగ్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అలాగే రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. తహసీల్దార్ల బదిలీలపై త్వరలోనే ఉద్యోగ సంఘాలతో సమీక్ష నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో కంటే రెవెన్యూ శాఖ ప్రత్యేక మైనది అని చెప్పారు. అందరి కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు జోడెద్దుల్లా పనిచేసిప్రజలకు ఉత్తమ సేవలందించాలనీ.. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి పొంగులేటి



పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 972 మంది తహశీల్దార్లు ఉన్నారని చెప్పారు. గ్రామ, మండల స్థాయిలో ఉండే సమస్యలు, ప్రత్యక్షంగా పరోక్షంగా మీరు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. రెవెన్యూ చట్టాల సవరణకు.. క్షేత్రస్థాయిలో ఉండే సమస్యలపై మీరు ఇచ్చే సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటామనీ.. పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తహసీల్దార్ల సమావేశంలో చెప్పారు.

## తమిళనాడు డిప్యూటీ సీఎంగా ఉదయనిధి..

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 29:**తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రమోట్ అయ్యారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా మొత్తం నలుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు.మనీలాండరింగ్ కేసులో జైలుకు వెళ్లి, రెండు రోజుల క్రితం బెయిల్పై విడుదలైన మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ మంత్రిగా ప్రమాణం చేసిన వారిలో ఉన్నారు. గోవి చెళియన్, ఎస్ఎం నాజర్, ఆర్.రాజేంద్రన్లు కూడా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సెంథిల్కు విద్యుత్, ఎక్సైజ్ శాఖ, చెళియన్కు విద్యాశాఖ, నాజర్కు మైనార్టీ వ్యవహారాలు, రాజేంద్రన్కు పర్యటక శాఖలను కేటాయించారు. పునర్వ్యవస్థీకరణ సాధారణమైనదే అయినప్పటికీ..ఈసారి ఉదయనిధికి డిప్యూటీ సీఎంగా బాధ్యతలు అప్పగించడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న ఉదయనిధి ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మళ్లీ ప్రమాణం చేయలేదు. ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి బయలుదేరేముందు మీడియాతో మాట్లాడిన ఆయన ఉపముఖ్యమంత్రి అనేది తనకు అది పదవి కాదని, ఓ పెద్ద బాధ్యతని అన్నారు. మరోవైపు ఉదయనిధికి డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించడంపై విపక్షాలు విమర్శలు గుప్పించాయి.



## 8 మంది రెబల్స్‌పై బీజేపీ వేటు

**తెలంగాణవీణ/ఛండీగఢ్,సెప్టెంబర్ 29:**హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో రెబల్స్ బెడద బీజేపీకి సైతం తప్పలేదు. ఎనిమిది మంది తిరుగుబాటు నేతలను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్టు బీజేపీ ఆదివారం ప్రకటించింది.వీరిలో ఇద్దరు మాజీ మంత్రులు కూడా ఉన్నారు. అక్టోబర్ 5న జరుగనున్న ఎన్నికల్లో వీరంతా స్వంతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగడంతో పార్టీ ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఆరేళ్ల పాటు వీరిని పార్టీ నుంచి బరిష్కరిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు మోహన్ లాల్ బదోలి ప్రకటించారు. తక్షణం ఆ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు.పార్టీ బహిష్కరణ వేటుపడిన మాజీ మంత్రుల్లో రంజిత్ చౌతాలా, సందీప్ గార్గ్ ఉన్నారు. తనకు టిక్కెట్ నిరాకరించడంతో రంజిత్ చౌతాలా పార్టీని విడిచిపెట్టగా, ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనిపై సందీప్ గార్గే పోటీకి దిగడంతో ఆయనపై వేటుపడింది. తక్కిన వారిలో అస్సాంథ్ సీటులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన రామ్ శర్మ, గనౌర్ నుంచి పోటీలో ఉన్న దేవేందర్ కద్యాన్, సఫిడో నుంచి బరిలో ఉన్న మాజీ మంత్రి బచన్ సింగ్ ఆర్య, మెహం నుంచి పోటీ చేస్తున్న రాధా అహ్లావత్, గురుగావ్ నుంచి పోటీ పడుతున్న నవీన్ గోయెల్, హథిన్ నుంచి పోటీలో ఉన్న కెహర్ సింగ్ రావత్ ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 1న జరగాల్సిన హర్యానా అసెంబ్లీ ఎన్నికలు వివిధ పార్టీల విజ్ఞప్తి మేరకు అక్టోబర్ 5వ తేదీకి ఎన్నికల కమిషన్ వాయిదా వేసింది. హర్యానాతో పాటు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న ప్రకటిస్తారు.



తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

## దుద్దిల్ల శ్రీను బాబు పరామర్శ



**తెలంగాణవీణ/మలహర్, సెప్టెంబర్ 29:** ఆదివారం మలహర్ రావు మండలంలోని అన్సాన్ పల్లి గ్రామములో కంచం సమ్మయ్య,బానోత్ లక్ష్మణ్ నాయక్,గూగులోత్ పీక నాయక్ అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపిన శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు.అనంతరం నాచారం గ్రామములో ఇసునపు భద్రమ్మ,రొక్కల పెద్ద చంద్రు ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపిన దుద్దిల్ల శ్రీను బాబు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**తెలంగాణవీణ/కాటారం, సెప్టెంబర్ 29:** కాటారం మండలం గుమ్మళ్ళపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కంకణాల రాజిరెడ్డి మరియు తడండ్ల పోచయ్య, కోలుగురి రాజయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించిన అనంతరం, గారేపల్లి గ్రామంలో తైనేని మల్లయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని, అలాగే V6 రిపోర్టర్ రంజిత్ తండ్రి పెండ్యాల ఆనందం ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళు లు అర్పించి అలాగే మద్దులపల్లి గ్రామంలో గడ్డం మల్లమ్మ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని, కొత్తపల్లి గ్రామంలో పాగే మల్లయ్య ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రేప్ కేసులో ఇరుక్కున్న మరో యూట్యూబర్

**తెలంగాణవీణ/జగిత్యాల:** జగిత్యాల జిల్లాకు చెందిన యూ ట్యూబ్ ఫేం సింగర్, సాంస్కృతిక సారథి,ఉద్యోగి మల్లిక్ తేజపై రేప్ కేసు నమోదయింది.కొన్నేళ్ళ క్రితం పరిచయమైన యువతీతో,మాయ మాటలు చెప్పి లొంగతీసుకుని రేప్ చేశాడని యువతి ఆరోపణ చేసింది.బ్లాక్ మెయిల్ చేసి పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్న యువతిపెళ్లి చేసుకోవాలని తరచూ ఫోన్ చేసి వేధిస్తున్నాడని యువతి ఆవేదన చేసింది.కేసు నమోదు చేసి ఎంక్వైరీ చేపట్టిన పట్టణ పోలీసులు..

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.....

**తెలంగాణవీణ/రామగుండం:** పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజయ్ గాంధీనగర్ లో డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ మరియు సిబ్బంది తో పేకాట స్థావరం పైన రైడ్ చేసి-8040 రూపాయల నగదు, 05 సెల్ ఫోన్ పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడినవారి వివరాలు నాయక్ చందు,సునాని రాము ,మైరాజు నాయక్,మంత్రి సాగర్,తాండి శివ, డి. ఉపేందర్, కృష్ణరావు, రాజేశంలు పట్టుబడినారు వ్యక్తులను స్వాధీనం చేసు కున్ననగదు,05 సెల్ ఫోన్‌లు మరియు స్వాదినం చేసుకున్నారు

# గత ప్రభుత్వం నిర్వాసితులను లాఠీలతో అణిచి వేశారు

### - మేము బాధితులను సమన్వయ పరుస్తున్నం - హైడ్రా వేరు... మూసీ ప్రక్షాళన వేరు: మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణవీణ/సిద్దిపేట:** గత ప్రభుత్వం మల్లన్న సాగర్, గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులను లాఠీలతో అణిచి వేశారు, కాల్పులు జరిపారు, మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి ఇండ్ల నుండి ఖాళీ చేయించారు, కానీ మేము బాధితులను సమన్వయ పరుస్తున్నమని బీసీ సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బి ఆర్ ఎస్ పాలనలో జరిగిన లాఠీ చార్జ్ వీడియోను మంత్రి చూపించారు. జిల్లా కేంద్రంలోని హెూటల్లో పదవి విరమణ పంక్షన్ కి హాజరైనా అనంతరం మంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కరీంనగర్ లో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు ప్రారంభం చేశామని తెలిపారు.హైడ్రా వేరు మూసీ ప్రక్షాళన వేరని, మూసి కాల్వ ఇరు వైపులా నివాసం ఉన్న వారిని బలవంతంగా ఖాళీ చెపిస్తలేమని, అలా ప్రచారం చేయడం సరికాదని బి ఆర్ ఎస్ కు సూచించారు. మూసి బాధితుల పట్ల ప్రతిపక్షాలు , హరీష్ రావు లాంటి నాయకులు రాజకీయం



చేస్తున్నారని, అది మంచి పద్దతి కాదని అన్నారు. మూసి బాధితులకు ప్రత్యమ్నాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ఇచ్చి, వారి పిల్లలకు విద్య అందించి ఆదుకుంటామని అన్నారు. తెలంగాణ ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు నమ్మవద్దని, హైదారాబాద్ తెలంగాణ కి గుండె కాయ అని, హైదరాబాద్ లో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కారం చేస్తున్నమని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వలే కృష్ణ, గోదావరి జలాలు ద్వారా హైదారాబాద్ ప్రజలకి త్రాగునీరు కి ఇచ్చామని, పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో వర్షాలు వస్తె హైదారాబాద్ లో నాళాలు మునిగి, ప్రజలు అష్టకష్టాలు పడ్డారని, నావాలుగా కారులు తెలాయని అన్నారు. మూసి నీ మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, గోదావరి జలాలతో నింపుతామని అన్నారు. గత ప్రభుత్వం లో మేము ప్రతి పక్షంలో ఉన్నపుడు సమస్యలపై మాకు నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వలేదని, కానీ వారికి మాట్లాడే అవకాశం ఇచ్చామని అన్నారు. అధికారం లేదని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, మూసి నిర్వాసిత కుటుంబాల జీవితాలతో ప్రతిపక్షాలు అడుకోవద్దని కోరారు. యావత్ రాష్ట్రంలో హైడ్రాను స్వాగతిస్తున్నారని అన్నారు. రాబోయే కాలంలో అన్ని చెరువులను రక్షిస్తమని, ఏమైనా ఇబ్బందులు ఉంటే చర్చల ద్వారా పరిష్కారం చేద్దామని, ఇది కాంగ్రెస్ నాయకుల తీరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజలా హరికృష్ణ, దరిపల్లి చంద్రం, అత్తూ, యాదగిరి, లక్ష్మి, ఆనంద్, రియాజ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీకి చేసిన డిసిపి

**తెలంగాణవీణ/మంచిర్యాల:** జోన్ పరిధి మంచిర్యాల పోలీస్ స్టేషన్ ను శ్రీ ఎగ్గడి భాస్కర్ ఐ. పి.యస్., డి.సి.పి. మంచిర్యాల. సాధారణ తనిఖీలలో భాగంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ ల వాటి రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి.




మహిళలు, పిల్లలు, సీనియర్ సిటిజెన్ లతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలి అని అధికారులతో మరియు సిబ్బంది తో విధుల గురించి చర్చించి అవగాహన కల్పించారు. డి.సి.పి. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుచూ ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ కేసులలో పాల్గొని ఉన్నట్లయితే వారిపై రౌడీ షీట్ తెరిచి వారి పై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుంది. అదేవిధంగా వ్యభిచారం చేసినట్లు సమాచారం వచ్చినచో అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని సంబంధిత స్థలాలను జప్తు చేసి కోర్టుకు నివేదించడం జరుగుతుంది. అని తెలిపినారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు ప్రజల దృష్టికి వచ్చినట్లైతే పోలీస్ వారికి సమాచారం అందించాలని వారి పేర్లు గోప్య ముగా ఉంచబడుతాయని తెలిపారు.

# సాయుధ పోరాట నిప్పు కణిక వీరనారి చాకలి ఐలమ్మ

### - తెలంగాణ ఉద్యమకారిణి వీరనారి చాకలి ఐలమ్మ - మహిళల చైతన్యానికి ప్రతీక ఐలమ్మ...... - ఇజ్రాయిల్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**తెలంగాణవీణ/జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 29:**తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని రజక సంఘం వ్యవస్థాపకుడు బొంకూర్ రాజేష్ అన్నారు. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఇజ్రాయిల్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ తెలంగాణ




అసోసియేషన్ అధ్యక్షుడు సోమ రవి మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి, కృషి అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్ తెలంగాణ రజక సేవా సంఘం ఉప అధ్యక్షుడు కటకం రాకేష్ , అసోసియేషన్ ఫౌండర్ మెరుగు మహేష్, శాఖ పురం అశోక్, నిజాంబాద్ సతీష్ గౌడ్ , రమాకాంత్ , తుంగూర్ రాజేష్ , అంకాపూర్ మైపాల్, బడా భీంగల్ నరేష్ , వెల్గటూర్ శ్రీను , కోటిలింగాల పోచన్న , లచ్చన్న, రాజక్కపల్లి నరసింహ, జనగుళ్ల పోషన్న ,గంగన్న , సట్ట మల్లయ్య, మద్దునూరు నారాయణ ,కొడిశాల లచ్చన్న, వెనుగుమట్ల కొండన్న, దమ్మన్నపాట చంద్రయ్య, కల్లెడ లచ్చన్న బొంకూరు రాజేష్, సతీష్ ,నంచర్ల సంతోష్ మ్యడంపెల్లి నారాయణ, బూరుగుపల్లి సతీష్, సిద్దిపేట యాదగిరి, రాజన్న, గుర్రం శేఖర్, తెలంగాణ లోని నిజాంబాద్, కరీంనగర్ ,వరంగల్, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల తెలుగు వాసులు పాల్గొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయం అని జగిత్యాల జిల్లా మిత్రులు కొనియాడారు.

---

# నకిలీ రిపోర్టర్‌కు దేహశుద్ధి...

**తెలంగాణవీణ/పఠాన్ చెరువు:** అరాచకాలు భరించలేక, పటాన్ చెరువు జనంసాక్షి రిపోర్టర్ సంతోష్ నాయక్ ను చెట్టుకు కట్టేసి, ప్రజాకోర్టులో శిక్షించిన గ్రామస్తులు.జర్నలిజం ముసుగులో నకిలీ రిపోర్టర్ అవతారం ఎత్తిన వాళ్ళకి తగిన దేహ శుద్ధి జరుగల్సిందే.సంగారెడ్డి జిల్లాలో ఇటీవల కొంత మందికి పోన్ చేసి పంచాయితి సెక్రటరీ లను అధికారులు ను బెదిరింపులు చేస్తున్నారని వారికి కూడా ఈలాంటి శిక్షలకు ప్రజలు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. హైడ్రా పేరు చెప్పి ఓ వెంచర్ యజమానుని పోన్ చేసి బెదరిస్తూన్నారని తెలుపుతున్నారు. వీరు ఇద్దరి నకిలీ రిపోర్టర్ లే అని తెలుపుతున్నారు. పెద్దపుర్ వెంచర్ వద్దకు వెళ్లి సెక్రటరి పోన్ చేసి ఎక్కడ ఉన్నవ్ నేను రావాల అని ఫోన్లో తెలిపినాడు ఆ వెంచర్ సెక్యూరిటీ గార్డు తెలుపుతున్నారు. పోటో గ్రాఫర్ పోటోలు తీసిన ఆ పోటోలు ఏ పత్రికలో రావు. గుంపులు గుంపులుగా వచ్చి మేము ఎక్కువ రాజకీయ నాయకుల వద్దకు వెళ్లి వేధిస్తున్నారని , వాళ్ళ పోటోలు ఏపత్రికలో ఇప్పటి వరకు చూడలేమని ఐలాపుర్ గ్రామస్తులు పేర్కొట్టున్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రం ఓ గ్రూప్, పటాన్ చేరు లో ఓ గ్రూప్, లింగంపల్లి లో ఓ గ్రూప్, నర్సాపూర్ లో ఓ గ్రూప్ 13 మంది పోటీ పడి పోటోలు మీటింగ్ లో తీసిన ఎక్కడ ఒక్కరి ఇద్దరు పోటోలు పేపర్లో కనిపిస్తాయి.మిగితా వారివి అని నకిలీ పోటోలు వేస్తున్నారని..వాపోతున్నారు. ఈ నకిలీ పోటో రిపోర్టర్ పేరు చెప్పి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పేరకొట్టున్నారు. వారు మేమే అసలైన వాళ్ళమని తెలుపుతూ తమ పబ్బం గడుపుకొనుటకు ఈ అవతరించిన్నారని వీరి పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొట్టున్నారు.ప్రభుత్వం గుర్తింపు కార్డు పొందిన వారే నిజమైన జర్నలిస్టు గా ఉంటారని తెలిపారు.ఈ ట్యూబ్ ఆ ట్యూబ్ అని తెలిపి ప్రజలను అధికారులను బెదిరిస్తే జర్నలిస్టు సంఘాలు గట్టి జవాబు చెప్పుటకు సిద్ధంగా ఉన్నారని తెలుపటకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఏ జర్నలిస్టు అయిన తమ సంస్థ పరువూ జర్నలిజం నైతికత తెలిసి ఉండాలని సూచించారు. సంగారెడ్డి మండలం టౌన్ సదాశివపేట మున్సిపాలిటీ కొండా పూర్ కంది మండలాల్లో జర్నలిజం విలువ కాపాడే వ్యక్తులు లేక



పోవడం పై ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జిల్లా డి పి అర్ వో నకిలీ విలేకరుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అందరి ఆలోచన. జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మండల పట్టణ రిపోర్టర్ పై పిర్యాదు వస్తె వెంటనే తొలగించాలని ప్రజల కోరుతున్నారు. నకిలీ జర్నలిజం ఎవరు ప్రోత్స హించారాదని కోరుతున్నారు. నకిలీ జర్నలిస్టులకు ఎవరు అండగా నిలువరాదని ఐలాపూర్ గ్రామస్తులు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు "గౌరవ డాక్టరేట్" అవార్డు ప్రదానం

**తెలంగాణవీణ/కోరుట్ల, సెప్టెంబర్ 29:** "భారత రత్న" అవార్డు గ్రహీత, తత్వ వేత్త, భారత దేశ ఉపరా ష్ట్రపతి,రాష్ట్రపతిగా పని చేయడంతో పాటు మంచి ఉపాధ్యా యునిగా పేరు సంపాదించిన కీర్తి శేషులు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.వేంకయ్యకు అమెరికా కేంద్ర విశ్వ విద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ అమెరికా) ప్రదానం చేసిన డాక్టరేట్ అవార్డును ఆ కళాశాల మాజీ ప్రిన్సిపాల్,కరీంనగర్ పట్టణంలోని శ్రీ రాజ రాజేశ్వర (ఎస్ ఆర్ ఆర్ – అటానమస్) కళాశాల ప్రస్తుత తెలుగు విభాగం అధిపతి డాక్టర్ బూర్ల చంద్ర శేఖర్ ఆదివారం రోజున పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దాదాపు గత 34 సంవత్సరాల నుంచి కోరుట్ల,మెట్ పల్లి పట్టణాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అనేక రకాల సేవలను అందించారని, దాంతో సెంట్రల్ అమెరికా యూని వర్సిటీ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేసిందని అన్నా రు.ఆయన




విద్యార్థులు తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర,ఢిల్లీ తదితర రాష్ట్రా లతో పాటు గల్ఫ్ దేశాల్లో గల వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్నారని దాంతో ఆయనకు విద్యారంగంలో మంచి పేరు, ప్రతిష్ఠలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్యకు మంచి రోజులు రావాలని మనసారా కోరుకుం టున్నట్లు డాక్టర్ బూర్ల చంద్ర శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు.డాక్టర్ బూర్ల చంద్ర శేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డును అందుకోవడం తన పూర్వ జన్మ సుకృ తమని ఈ సంఘటనను జీవితంలో ఎన్నటికీ మరచి పోలేనని అవార్డు గ్రహీత డాక్టర్ కే.వేంకయ్య ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కో–ఆర్డినేటర్ మరియు ఇంగ్లీష్ సహాయ ఆచార్యులు బిల్ల రాజేందర్,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సహాయకులు ఎం.గంగాధర్, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకం కాదు: వివేక్ వెంకటస్వామి

**తెలంగాణవీణ/ఎన్‌టీపిసి, సెప్టెంబర్ –29:** తాము సుప్రీం కోర్టు తీర్పుకు, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకం కాదని, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే కోరుకున్నామని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రామగుండం ఎన్టీపీసీ శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో ఆదివారం జరిగిన మాల కుల బాంధవుల, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, నాగరాజు, సమతా సైనిక్ దళ్ జాతీయ కార్యదర్శి దిగంబర్ కాంబ్లే, టీమ్ జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్, ఇతర అతిథులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజాగా కులగణన జరిగిన తర్వాతే దామాషా పద్ధతిలో వర్గీకరణ రిజర్వేషన్ల అమలు జరగాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. మాలలపై భయంకరమైన దాడి జరుగుతోందనీ, మందకృష్ణ మాదిగ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాలలపై వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు.



మాదిగలకు మాలలు ఎప్పుడు వ్యతిరేకం కాదనీ, తప్పుడు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అప్రదిష్టపాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో తమపై తప్పుడు ప్రచారం చేశారనీ, ఇప్పుడు సైతం తాము మాదిగలకు వ్యతిరేకమంటూ ట్రోల్ చేస్తున్నారని ఆరోపించారు. అన్ని కులాలు సభలు, సమావేశాలు నిర్వహించుకుంటారని, మాలలు సభ జరుపుకుంటేనే, సమావేశం నిర్వహించుకుంటేనే ఎందుకింత కక్ష, ద్వేషమని ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఎస్సి వర్గీకరణపై పోరాడుతామని తెలిపారు. ప్రతి జిల్లాలోని మాల కులస్తులు, ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని, ఐక్యతతోనే మన హక్కులు సాధించుకుంటామని పిలుపునిచ్చారు. మాలలందరినీ ఐక్యం చేస్తూ నవంబర్ లో హైదారాబాద్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. ఈ సమ్మేళనానికి టీమ్ జిల్లా అధ్యక్షులు బద్ధం డానియల్ అధ్యక్షత వహించగా మాల సంఘం సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, ముక్క సుదర్శన్, కె.ఆనంద్, కార్పొరేటర్లు జేవి. రాజు, దొంత శ్రీనివాస్, దేవ వెంకటేశం, దామెర నర్సయ్య, కె.రమేష్, పసుల రామ్మూర్తి, భాస్కర్, సర్వయ్య, జగన్ మోహన్, కూన రవి కుమార్, దీపక్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి వేల సంఖ్యలో మాల కులస్తులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

**తెలంగాణవీణ/ఎలిగేడు, సెప్టెంబర్ 29:** ఎలిగేడు మండలంలోని, దూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 108 వ సర్వ సభ్య సమావేశం చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆదివారం రోజున ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సొసైటీ సభ్యులకు అధికారులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యేవిజయరామణారావు,ముందుగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దూళికట్ట మూల చెరువు మత్తడిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనిరైతులకు సహకార సంఘాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణాలను




మాఫీ చేయడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని నిరంతరం సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని అన్నారు గత ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద పుట్టి ప్రతి మాట అబద్ధాలు చెబుతూ రైతులను నిలువు దోపిడి చేసిందని ఏద్దేవ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాకాలం పంటకు సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపారు.. రైతుల సంక్షేమం కోసం బాగు కోరేది సిఎం అని అన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని బదనాం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండోచైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,జూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు గండు సంజీవ్ మరియు దూళికట్ట ప్రాథమిక సంఘం డైరెక్టర్లు, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**తెలంగాణవీణ/గోదావరిఖని:** కళ్యాణ్ నగర్‌లోని బాలవిజ్ఞాన్ మందిర్, విద్యార్థులు 1997– 98 సంవత్సరం విద్యార్థుల ఆత్మీయ కలయిక 26 సంవత్సరాల తర్వాత కలుసు కోవడం ప్రేమ అనురాగాలకు అవధులు లేవుకుండా పోయింది ఒక్కరిని ఒకరు పలకరించుకుంటూ చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందంగా ఈరోజు ఆనాటి గురువులతో విద్యార్థిని విద్యార్థులు గురువులు ఆ రోజుల్లో చెప్పిన మాటలు తూచా తప్పకుండా పాటించు కుంటూ ఎందరో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగించిన ఉపాధ్యాయులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు తదనంతరం గురువులను సన్మానించడం జరిగింది. ఉపాధ్యాయులు గడ్డం పద్మావతి, దుర్గ, అరుణ, గుండబోయిన శ్రీనివాస్, అడ్డూరి రాజు, పూదరి వెంకటేష్, మరియు విద్యార్థిని విద్యార్థులు ఉమామహేశ్వరి, రమేష్, గడ్డం శ్యామ్ కుమార్, శ్రీనివాస్ రవి తదితర పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు పరామర్శ



**తెలంగాణవీణ/నల్గొండ, సెప్టెంబర్ 29:** రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి, పురుషోత్తమం రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి వారి మరణం పట్ల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ విషాదకర సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచిన రాష్ట్ర, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# బర్ల శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఐఎన్‌టీయుసి




**తెలంగాణవీణ/రామగిరి:** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు బర్ల శంకరయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బర్ల శంకరయ్య చిత్రపటానికి పూలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాగుభూతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐఎన్టియుసి నాయకులు వేగోలపు సత్యనారాయణ గౌడ్,ఐఎన్టియుసి నాయకులు హరిరాజు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఐఎన్టియుసి నాయకులు తదితరులు ఉన్నారు.

# మెట్ పల్లి డిపోలో డైయల్ యువర్ డి.ఎం కార్యక్రమం



**తెలంగాణవీణ/కోరుట్ల సెప్టెంబర్ 29:** మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రయాణీకులకు శుభవార్త తేదీ: 30.09.2024 సోమవారం రోజున సాయంత్రం 4.00 నుంచి 5.00 వరకు డైల్ యువర్ డి. ఎం. ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వ హించబడును . కావున మెట్ పల్లి డిపో పరిదిలో గల ప్రయాణికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మీ యొక్క సమస్యలను తెలుపగలరు మరియు డిపో అభివృద్ధి సలహాలు, సూచనలు అందించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను . మీరు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్:9959225927 తేది:30.9.2024.(సోమవారం) సమయం: సాయంత్రం 4.00 గంటల నుంచి 5.00 గంటల వరకు మాత్రమే.

# మురుగునీటి కాలువ పరిష్కారానికై వినతి



**తెలంగాణవీణ/రామగిరి:** మండలం బేగంపేటలోని కమ్మరివాడలో గల మురుగునీటి కాల్వకు పరిష్కారం చూపాలంటూ ఆ వాడలో ప్రజలు దాసరి శివ దృష్టికి తీసుకువచ్చారు. మురుగునీరు వెళ్లే మార్గం లేకపోవడంతో కాల్వలోని మురుగునీరు ఇండ్లల్లో కి వచ్చి తరచు రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశంతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని దాసరి శివ హామీ ఇచ్చారు.

# దుద్దిల్ల శ్రీను బాబు పరామర్శ



**తెలంగాణవీణ/మహా ముత్తారం, సెప్టెంబర్ 29:** ఆదివారం రోజున మహాముత్తారం గ్రామములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగమల్ల దుర్గయ్య తల్లి లింగమళ్ళ సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపిన దుద్దిల్ల శ్రీను బాబు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో సర్వం సిద్ధం చేశాం: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** ప్రతి సంవత్సరం ఎంతో అత్యంత వైభవంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలు, సోమవారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు, కూకట్పల్లిలో ప్రతిసంవత్సరం అత్యంత వైభవంగా జరుపుతున్నామని.అలాగే ఈ సంవత్సరం కూడా జరుగు వేడుకలకు సర్వం సిద్ధం చేశామని అన్నారు, ఇందులో భాగంగా సోమవారం మొదటి బతుకమ్మ. మంగళవారం పెద్దల అమావాస్య.8 వ తేదీన అట్ల బతుకమ్మ. 9వ తేదీన బతుకమ్మ అలిగిపోవడం. పదవ తేదీన సద్దుల బతుకమ్మ. 12వ తేదీన విజయదశమి వేడుకలు, అత్యంత ఘనంగా కుకట్పల్లి నియోజకవర్గంలో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని,అలాగే



చివరి రోజైన విజయదశమి రోజున కూకట్పల్లి రామాలయం వద్ద సాయంత్రం 5:30 గంటలకు, జమ్మి పూజ నిర్వహించి, రంగధాముని చెరువు వద్ద విద్యుత్ కాంతుల వెలుగులతో, మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే, బతుకమ్మ వేడుకలను కనులవిందు చేసే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమానికి మహిళలు భక్తులు, పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని, ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు కూక ట్పల్లిలో జరుగు బతుకమ్మ వేడుకల్లో, కూకట్పల్లి గ్రామ మహిళలు కూడా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందగలరని కోరారు.

## సేవా కార్యక్రమాలు చేయడానికి గొప్ప మనసుంటే చాలు: బండి రమేష్






**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి గొప్ప ధనవంతులే అయ్యుండనవసరం లేదని, గొప్ప సేవా మనసు ఉంటే చాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బడి రమేష్ అన్నారు. శ్రీనివాస్ గౌర ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో, ఆదివారం బేగంపేట ప్రకాష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ,ఫ్రీ ఆక్యుపంచర్ వెల్నెస్ క్యాంపు నిర్వహించారు ,ఇందులో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు, అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ, తనకున్న దాంట్లో కొంతైనా సమాజ సేవకు వినియోగిస్తున్న శ్రీనివాస్ అభినందనీయులు అన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ చదివే సమయంలో రమేష్ క్లాస్మేట్స్ ఆయనకు షీల్డ్ అందజేసి శాలువాతో పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, నర్సింగ్ రావు, అరుణ్ ,పర్వేజ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో సీతారామ్ ఏచూరీ సంస్మరణ సభ..

**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి ఎస్ ఎఫ్ ఐ ఆల్ ఇండియా మాజీ అధ్యక్షులు సీతారాం ఏచూరీ సంస్మరణ సభ...ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యంలో సీతారాం ఏచూరీ సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు కామ్రేడ్ సీతారామ్ ఏచూరీ చిత్ర పటానికి నివాళులర్పించారు.చాలా గొప్ప స్నేహశీలి అని ఆయన వ్యక్తుత్వం అందరి ఆదర్శం అని నాగేశ్వర్ రావు ఏచూరీ తో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర అద్యక్షులు వీరయ్య, ఓయూ కార్యదర్శి ఎం వి నాయక్,ఓయూ అద్యక్షులు ఆర్ ఎల్ మూర్తి,ప్రో. కొండ నాగేశ్వర్.ప్రో.రామ్ షపర్డ్,ప్రో. ఆమంచి నాగేశ్వర్ పాల్గొని ప్రసంగించారు..ప్రజానాట్యమండలి సంస్కృతిక కార్యక్రమాలు సాయుధ పోరాట నాటిక ప్రదర్శించారు.అనంతరం సభ వందనం సమర్పణ ఓయూ విద్యార్థి సంఘం నాయకులు కె అశోక్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి సభ ముగింపు ప్రసంగించారు.




# బతుకమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు చేశాము



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సంబరాలు, ఘనంగా నిర్వహిస్తామని తెలిపిన, కూకట్పల్లి బతుకమ్మ కమిటీ సభ్యులు కంచనపల్లి నాగరాజు. బతుకమ్మ ఉత్సవాలు కూకట్ పల్లిలో ఈనెల 30వ తేదీ నుంచి ఘనంగా నిర్వహించనున్నారు. అచ్చమైన పూలతో బతుకమ్మలను పేర్చే కూకట్



పల్లిలో, మహిళలు రాష్ట్రంలోనే అతి పెద్ద బతుకమ్మలను పేర్చి ప్రత్యేకతను సొంతం చేసుకున్నారు, బతుకమ్మ పండుగ కోసం మహిళలు పోటీ తత్వంతో బతుకమ్మలను తయారు చేస్తారు, ఈసారి బతుకమ్మలకు అమావాస్యకు ముందు రోజు మంగళవారం రావటంతో, తొలి రోజు బతుకమ్మ బొడ్డెమ్మలను బయటకు తీసుకురావద్దనే సంప్రదాయం ఉంది. దీంతో సోమవారమే బతుకమ్మ వేడుకలను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల కోసం కూకట్ పల్లి అభివృద్ధి కమిటీ అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. కూకట్ పల్లి ప్రధాన చౌరస్తా వద్ద ఏర్పాటు చేసే ఈ వేడుకలకు మహిళలు భారీ ఎత్తున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 10వ తేదీన సద్దుల బతుకమ్మ నిర్వహించనున్నారు.

## 55,28,35వ డివిజన్‌లలో పర్యటన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

- స్టాం వాటర్ డ్రైనేజీ, సీసీ రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిశీలన కమీషనర్
- సమస్యల పరిష్కారంకు అధికారులకు ఆదేశాలు జారీ

**తెలంగాణ వీణ/కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 29:** కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా ఆదివారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ 28,35,55 డివిజన్ లలో పర్యటించారు. మొదటగా 55 వ డివిజన్ మంకమ్మతోట ఏరియాలతో స్థానిక కార్పోరేటర్ జితేందర్ తో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం సమస్యను తనిఖీ చేసి పరిశీలించారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్డు, డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. మరో వైపు 28 వ డివిజన్ పరిదిలోని అశోక్ నగర్ లో స్థానిక కార్పోరేటర్ నాంపల్లి శ్రీనివాస్ తో కలిసి స్టాం వాటర్ డ్రైనేజీ సమస్యను తనిఖీ చేశారు. డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మరో వైపు 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలో స్వచ్చతా హీ సేవా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నగరపాలక సంస్థ ద్వారా గతంలో నిర్మాణం చేసిన సానిటేషన్ వేకిహిల్ షెడ్డును కూడ సంధర్శించి తనిఖీ చేశారు. స్వచ్చతా హీ సేవా కార్యక్రమ ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు



**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నేనున్నానంటూ సహాయం చేస్తుంటారు. మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్ రషీద్ ఖాన్ అనే వ్యక్తి గత నాలుగు రోజుల క్రితం మోటార్ బైక్ నుండి కింద పడి కాలు ఫ్రాక్చర్ అయింది. ఆ విషయం తెలిసిన వెంటనే అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం వినాయక నగర్ డివిజన్ కాంగ్రెస్ నేత పిట్టల నాగరాజు అతను ఇంటికి వెళ్లి 5000 నగదు ,ఆర్థిక సహాయం, 2000 ఉచిత మెడిసిన్ అతనికి అందజేశారు. పిట్టల నాగరాజు మాట్లాడుతూ మల్కాజ్గిరిలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు మైనంపల్లి హనుమంత రావు అండగా ఉంటారని అదే స్ఫూర్తితో ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయం చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు.

## నూతనంగా నిర్మించిన పార్కు ప్రారంభం: వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి





**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** మానసిక ఉల్లాసానికి ఆహ్లాదానికి ఇలాంటి పార్కులు ఎంతగానో దోహదపడతాయని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు.. ఆదివారం వినాయక నగర్ డివిజన్ తూర్పు ఆనంద్ బాగ్ లో 11 లక్షల వ్యయంతో తో కొత్తగా నిర్మించిన పార్కును కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కాలనీ వాసుల సమక్షంలో ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ చాలాకాలంగా నిరుపయోగంగా ఉన్న ఈ స్థలాన్ని పిల్లలకు పెద్దలకు వయవృద్ధులకు ఉపయోగపడుతుందని ఉద్దేశంతో దీన్ని అభివృద్ధి పరిచినట్లు ఆమె పేర్కొన్నారు. ఇలాంటి పార్కులు డివిజన్ పరిధిలో మరిన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. మానసిక ఉల్లాసానికి ఆహ్లాదానికి ఆనందానికి ఈ పార్కులో ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు.

## యాదాద్రిలో భక్తులతో కిటకిటలాడుతున్నా ఆలయం..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం దర్శనం కోసంభక్తులు పోటెత్తిన భక్త జనం..ఆదివారం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.సాధారణ దర్శనం 3గంటలు, ప్రత్యేక దర్శనం 2గంటల సమయం పడుతుందని ఆయన అధికారులు తెలిపారు..భక్తులు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ భాస్కరరావు తెలిపారు.



తెలంగాణ వీణ

జనరల్

సోమవారం 30 సెప్టెంబర్ 2024

## యాదగిరిగుట్టలో లాడ్జీను తనిఖీలు చేసిన పోలీసులు..





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణ పరిధి లోని లాడ్జీలను టౌన్ సీఐ రమేష్ కుమార్, ఎస్ఐ రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వహించారు.. అద్దె గదులలో ఉన్న సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. లాడ్జి రికార్డ్ బుక్స్ లలో బసచేసిన వారి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.ఆధార్ కార్డు ఉంటేనే రూమ్స్ ఇవ్వాలని, జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు సీఐ రమేష్ కుమార్..

## జై భీమ్ అనగా జ్ఞానం వర్ధిల్లాలి! ఎనిమిదో వారం జ్ఞానమాల కార్యక్రమంలో వక్తల నినాదాలు

**తెలంగాణ వీణ/జవహర్ నగర్, సెప్టెంబర్ 29 :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి జై భీమ్ భారత రాజ్యాంగం వర్ధిల్లాలి మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం అని నినాదాలు చేస్తూ మహనీయులకు పూల మాలలు వేసి కళాకారులచే అంబేద్కర్ పాటలతో ప్రజలను చైతన్యపరిచి జ్ఞానాన్ని బోధిస్తూ సంతోషింప చేశారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జ్ఞానమాల నిర్వాహకులు, మహంకాళి బిక్షపతి, కోయడ వెంకటేష్, గాదె రమేష్,కళాకారులు,గడ్డం గిరి, ఏర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# పెరిగిన ధరలతో.. పప్పులు ఉడకట్లేదు!

- బగ్గు మంటున్న నూనె ధరలు?
- చుక్కలు చూపిస్తున్న బియ్యం ధరలు?
- పేద ప్రజలు కొనలేని పరిస్థితిలో అయోమయం?
- గత ప్రభుత్వంలో అదే పరిస్థితి?
- ఈ ప్రభుత్వంలో కూడా ఇదే పరిస్థితి?
- ప్రభుత్వం స్పందించి పెరిగిన ధరలను తగ్గించాలని పలు సంఘంల నాయకులు , మహిళలు డిమాండ్






**తెలంగాణ వీణ/హైదరాబాద్, సెప్టెంబర్ 29:** నిన్న మొన్నటి వరకు అందుబాటులో ఉన్న పప్పుల ధరలు ఇప్పుడు అమాంతం పెరిగిపోయాయి. వంటింట్లో పప్పులు వండకుండానే ఉడికిపోయేలా ధరలు కుతకుతలాడి పోతున్నాయి. ప్రతి ఇంటా నిత్యం కూరల్లో వాడుకునే పప్పులూ ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. నిత్యం వాడే కందిపప్పు, మినపప్ప, పెసరపప్పు, పచ్చిశెనగ పప్పుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక్క నెలలోనే కిలోకి రూ.20 పైబడి పెరిగిపోవడంతో సామాన్యులు ఇంట పప్పులు ఉడికేలా కనిపిం చడం లేదు. మార్కెట్‌లో ఇప్పుడు పప్పులు కొనకుండానే ఉడికిపోయే పరిస్థితి నెలకొంది. గతంలో పప్పులు చౌక ధరల దుకాణం ద్వారా విక్రయించేవారు. కానీ ఇప్పుడు కందిపప్పు ఇవ్వడం మానేశారు. రేషన్‌లో ద్వారా ఇచ్చే కందిపప్పు సామాన్యులకు అందుబాటు ధరలో ఉండేది. ప్రభుత్వం నెలల నుంచి రేషన్‌లో కందిపప్పుపై కోత విధించారు. దాంతో పేద వర్గాలు సైతం కందిపప్పును బయట మార్కెట్‌లో కోనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. ఇక వీటితోపాటు ఇతర రకాల పప్పుల ధరలూ విపరీ తంగా పెరిగిపోతున్నాయి. మార్కెట్‌లో కందిపప్పు గత జూలైలో కిలో రూ.140 ఉండగా ఆగస్టులో రూ. 160కి చేరుకుని ఇప్పుడు సెప్టెంబరులో కిలో రూ.180కి చేరింది. అలాగే కిలో పెసరపప్పు గత రెండు నెలల కిందట రూ.120 ఉండగా ఇప్పుడు రూ.135కి చేరింది. ఇక మినపప్పు కిలో గత రెండు నెలల్లో రూ.100నుంచి రూ.130కి చేరుకుని ఇప్పుడు కిలో మినపప్పు రూ.140కి చేరింది. పచ్చిశెనగపప్పు ధర కూడా కిలో గతంలో రూ.65 ఉంటే ఇప్పుడు కిలో రూ.90కి చేరింది. వేరుశెనగ గుళ్లు కిలో గతంలో రూ.135 ఉంటే ఇప్పుడు కిలో రూ.160కి చేరింది. వేపుడుశెనగపప్పు ధర కిలో గతంలో రూ. 70 నుంచి రూ.80 వరకు పెరగగా, ఇప్పుడు కిలో రూ.100కి చేరింది. మైసూర్ పప్పు 70 రూపాయల నుండి, 110 వరకు చేరిందిఇలా పప్పుల ధరలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడంతో సామాన్యులు లబోదిబోమంటున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు పప్పన్నం కూడా కరువయ్యేలా ఉందని అంటున్నారు. ప్రస్తుతం వినాయక చవితి, పండుగల వేళ పప్పులు ధరల పెంపుతోపాటు బియ్యం ధరలు పెరగడం సామాన్యులకు మింగుడుపడడం లేదు. సమ మసూరి బియ్యం కింట గతంలో 4000, ఇప్పుడు కింటాకు 5500, రేటు పలుకుతుంది ఇప్పటికే అన్ని రకాలుగా నిత్యావసరాల ధరలు పెరిగిపోవడంతోపాటు విద్యుత్ చార్జీలు వంటివి దారుణంగా పెరగడం సామాన్య, మధ్యతరగతి ప్రజలను అష్టకష్టాలపాలు చేసింది. కొన్ని కుటుంబాల్లో జీవనం ఎలా గడుస్తున్నదో తెలియని అయోమయం నెలకొంటోంది. ఇప్పటికైనా ప్రభుత్వం నిత్యావసర వస్తు వుల ధరలపై దృష్టిసారించి ధరలను నియంత్రించాలని ఆయా వర్గాల ప్రజలు కోరుతున్నారు. అనంతరం దీనికి తోడు చికెన్ ధరలు , కోడిగుడ్లు పెరగడం వలన పేద మధ్య తరగతులు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు మార్కెట్లో చికెన్ ధరలు 300 కిలో చికెన్, ఒక కోడిగుడ్డు ఏడు రూపాయలు, మార్కెట్లో పలుకుతుంది రేట్లు రోజురోజుకు నిత్యవసర వస్తువులు పెరగడంతో వలన పేద ప్రజలు కొనలేని పరిస్థితిలో రోజుకు కూలిపోతే భార్యాభర్తలు కనీసం 400 రూపాయలు వస్తున్నాయి ఆ డబ్బులు మార్కెట్ పట్టుకో పోతే కనీసం చిన్న కవర్ కూడా నిత్యావసర వస్తువులు రావడం లేదు ప్రభుత్వం స్పందించి నిత్యవసర వస్తువులు తగ్గించాలని మండల ప్రజలు మహిళలు కోరారు. **ప్రభుత్వం సంబంధించి పెరిగిన పప్పు ధరలను తగ్గించాలని పలు సంఘం నాయకులు డిమాండ్...** నిన్న మొన్నటి వరకు అందుబాటులో ఉన్న పప్పుల ధరలు ఇప్పుడు అమాంతం పెరిగిపోయాయి. వంటింట్లో పప్పులు వండకుండానే ఉడికిపోయేలా ధరలు కుతకుతలాడి పోతున్నాయి. ప్రతి ఇంటా నిత్యం కూరల్లో వాడుకునే పప్పులూ ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. నిత్యం వాడే కందిపప్పు, మినపప్ప, పెసరపప్పు, పచ్చిశెనగ పప్పుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక్క నెలలోనే కిలోకి రూ.20 నుండి 30 పైబడి పెరిగిపోవడంతో సామాన్యులు ఇంట పప్పులు ఉడికేలా కనిపిం చడం లేదు. మార్కెట్‌లో ఇప్పుడు పప్పులు కొనకుండానే ఉడికిపోయే పరిస్థితి నెలకొంది. కానీ ఇప్పుడు కందిపప్పు కిరణం షాపులలో సామాన్యులకు పేద వర్గాలు సైతం కందిపప్పును మార్కెట్‌లో కొనలేని పరిస్థితి వస్తోంది. ఇక వీటితోపాటు ఇతర రకాల పప్పుల ధరలూ విపరీ తంగా పెరిగిపోతున్నాయి. మార్కెట్‌లో కందిపప్పు గత జూలైలో కిలో రూ.140 ఉండగా ఆగస్టులో రూ. 160కి చేరుకుని ఇప్పుడు సెప్టెంబరులో కిలో రూ.180కి చేరింది. అలాగే కిలో పెసరపప్పు గత రెండు నెలల కిందట రూ.120 ఉండగా ఇప్పుడు రూ.135కి చేరింది. ఇక మినపప్పు కిలో గత రెండు నెలల్లో రూ.100నుంచి రూ.130కి చేరుకుని ఇప్పుడు కిలో మినపప్పు రూ.140కి చేరింది. పచ్చిశెనగపప్పు ధర కూడా కిలో గతంలో రూ.90 ఉంటే ఇప్పుడు కిలో రూ.120కి చేరింది. వేరుశెనగ గుళ్లు కిలో గతంలో రూ.100 ఉంటే ఇప్పుడు కిలో రూ.130కి చేరింది. వేపుడుశెనగపప్పు ధర కిలో గతంలో రూ. 70 నుంచి రూ.80 వరకు పెరగగా, ఇప్పుడు కిలో రూ.100కి చేరింది. మైసూర్ పప్పు 70 రూపాయల నుండి, 100 వరకు చేరిందిఇలా పప్పుల ధరలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడంతో సామాన్యులు లబోదిబోమంటున్నారు. దీనికి తోడు బగ్గు మంటున్న నూనె ధరలు లీటర్ కాటన్ నూనె గత నెలలో 100 ఈ నెలలో 130. ఫ్రీడమ్ 140. పల్లి నూనె లీటర్ 200. 15 లీటర్ల డబ్బా 2100. పామ్ ఆయిల్ 120 ఇలా రూపాయలుపేద, మధ్యతరగతి కుటుంబాలకు పప్పన్నం కూడా కరువయ్యేలా ఉందని అంటున్నారు. ప్రస్తుతం సద్దుల పండుగ దసరా పండుగల వేళ పప్పులు నూనె ధరల పెంపుతోపాటు బియ్యం ధరలు పెరగడం సామాన్యులకు మింగుడుపడడం లేదు. సమ మసూరి బియ్యం కింట గతంలో4 వేలు ఉండేది ఇప్పుడు 5 వేల నుండి 6 వేలు కింటాకు ,రేటు పలుకుతుంది ఇప్పటికే అన్ని రకాలుగా నిత్యావసరాల ధరలు పెరిగిపోవడంతోపాటు విద్యుత్ చార్జీలు వంటివి దారుణంగా పెరగడం సామాన్య, మధ్యతరగతి ప్రజలను అష్టకష్టాలపాలు చేసింది. కొన్ని కుటుంబాల్లో జీవనం ఎలా గడుస్తున్నదో తెలియని అయోమయం నెలకొంటోంది. ఇప్పటికైనా ప్రభుత్వం నిత్యావసర వస్తు వుల నూనె. బియ్యం.ధరలపై దృష్టిసారించి ధరలను నియంత్రించాలని ఆయా వర్గాల ప్రజలు కోరుతున్నారు. అనంతరం దీనికి తోడు చికెన్ ధరలు , కోడిగుడ్లు పెరగడం వలన పేద మధ్య తరగతులు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారు మార్కెట్లో చికెన్ ధరలు 200 కిలో చికెన్, ఒక కోడిగుడ్డు ఏడు రూపాయలు, మార్కెట్లో పలుకుతుంది రేట్లు రోజురోజుకు నిత్యవసర వస్తువులు పెరగడంతో వలన పేద ప్రజలు కొనలేని పరిస్థితిలో రోజుకు కూలిపోతే భార్యాభర్తలు కనీసం 500 రూపాయలు వస్తున్నాయి ఆ డబ్బులు మార్కెట్ పట్టుకో పోతే కనీసం చిన్న కవర్ కూడా నిత్యావసర వస్తువులు రావడం లేదు ప్రభుత్వం స్పందించి నిత్యవసర వస్తువులు తగ్గించాలని మండల ప్రజలు మహిళలు కోరారు పలు సంఘాల నాయకులు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు.

# కేటీఆర్ చేసిన వ్యాఖ్యకు దీటుగా సమాధానం ఇచ్చిన ఎమ్మెల్యే నాయిని

**తెలంగాణ వీణ/వరంగల్ ,సెప్టెంబర్29:** కేటీఆర్ వ్యాఖ్యలపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు విసిరిన సవాల్ కి ఈ రోజు 10గంటలకు నాయిమ్ నగర్ బ్రిడ్జి మీద ఆధారాలతో మీడియా ముఖంగా వచ్చిన ఎమ్మెల్యే నాయిని.కేటీఆర్ పూలభిషేకం పై చేసిన వ్యాఖ్యకు, విచక్షణ కోల్పోయిన మాటలకు దీటుగా సమాధానం ఇచ్చిన ఎమ్మెల్యే నాయిని.అభివృద్ధి అనగానే బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు లాగులు తడుస్తున్నాయి.**చదువుకొన్న సంస్కార హీనుడు కేటీఆర్:** వాడు వీడు అనే పదజాలం వాడుతున్న కేటీఆర్ ఇదేనా నీ సంస్కారం.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాయిమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం జరిగితే,మీరు కట్టారు అనడం నీ రాజకీయ వివేకానికి వదిలేస్తున్న.**మీ మాదిరి మాటలు చెప్పే తత్వం నాది కాదు: ఆధారాలతో సహా బయటపెట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...** 3రోజుల క్రితం విసిన సవాల్ ప్రకారం నేను ఆదివారం 10గంటలకు వచ్చిన.నాయిమ్ నగర్ పరిసర ప్రాంతల ప్రజలను, వ్యాపార వాణిజ్య శ్రేణులను అడగండి. నాయిమ్ నగర్ బ్రిడ్జి బీఆర్ఎస్ వాళ్ళు నిర్మించారని ఒక్కరు చెప్పిన రాజీనామ చేస్తా.దొంగ యుట్యూబ్ ఛానెల్ తో పబ్బం గడిపే మీరు మామ్మల్ని విమర్శించే నైతిక హక్కు లేదు.ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ పక్కదోవ పట్టించేందుకు దొంగ యుట్యూబ్ ఛానెల్ లతో పబ్బం గడుపుతున్న కేటీఆర్ అండ్ బిఆర్ఎస్ టీం.రోజుకు ఒక్కసారి దొంగమాదిరి మీడియా లో మాట్లాడటం మళ్ళీ ఫామ్ హౌసులకు పోవడం.నాయిమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణ మొదటి దశ నుంచి బీజేపీ పార్టీ కార్పొరేటర్, స్థానిక ప్రజలు ఉన్నారు.ప్రతి రోజు నేను, మేయర్, కలెక్టర్,కమిషనర్ ఇతర అధికారులంతా పర్యవేక్షించం.ప్రజలు పక్కనబెట్టిన మీ బుద్ధి ఇంకా మారలేదు,మీ అహంకారం ఇంకా పోలేదు.పొద్దున లేస్తే అభివృద్ధి జీర్ణించుకోలేక ప్రబుత్వం మీద బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారు.అభివృద్ధి చేయాలేని దద్దమ్మలు హరీష్ రావు, కేటీఆర్ మీ మొహాలకు ఏనాడైనా స్వతంత్రంగా పోయి ముఖ్యమంత్రి ని నిధులు అడిగిన దాఖలాలు ఉన్నాయా.మీ మాటలు కోటలు దాటుతాయి చేతలు వాకిలి కూడా దాటలేవు. **నేను పూలభిషేకం కోరుకోలే:** ప్రజలు తమ అభిమాని ఆ రూపంలో చూపించడం పట్ల మీకు కడుపు మంట.మీ మాదిరి ఏ రోజు కూడా కాళ్ళు మొక్కిచ్చుకునే తత్వం మాది కాదు కేటీఆర్.**బిడ్డ కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో:** నేను మాటలలో డబల్ పిజి చేసిన,నేను నోరు తెరిస్తే నువ్వు నీ సువర్ణపురం బ్యాచ్ ఉండదు.నిజంగా నీ పనులకు కిల్ బిల్ పాండే బిరుదు సరిగా ఉంటుంది కేటీఆర్.ఇప్పటికైనా బుద్ధి మార్చుకుని నువ్వైనా ,నీ చెంచలైన నాయిమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం ఎవరు చేపట్టారో ప్రజలు తెలుపాలి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రోజు మంత్రులు,ఎమ్మెల్యేలం అభివృద్ధి దిశగా వెళ్తుంటే మీరు ఒంట పట్టడం లేదు.మీ ఫామ్ హౌస్లు పోతున్నాయనే భయంతో హైడ్రా పై విమర్శలు చేస్తున్నారు.మీ పదేళ్ల పాపానికి ప్రాయశ్చిత్తంగా మేము హైడ్రా తో పవిత్రం చేస్తున్నాం..మద్రాస్ బాబు నువ్వు నీ మాటలు ఇంకా ప్రజలు వినే స్థితిలో లేరు.95 శాతం పనులను మేము చేశాం అని చెప్తుంటే ఈ రోజు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది.సింగిల్ చెక్ ద్వారా 45కోట్ల పై చిలుకు నిధులను కేటాయించి ఈ రోజు కాళోజీ కళాక్షేత్రం నిర్మించిన ఘనత మాది.



# భారత్ - బంగ్లా మ్యాచ్.. మూడోరోజూ వర్షార్పణమే



**హైదరాబాద్:** బంగ్లాదేశ్తో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు ఆట ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయ్యింది. మైదానం ఇంకా చిత్తడిగా ఉండటంతో అంపైర్లు ఆటను నిలిపే శారు. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉంది. కాగా ఇవాళ ఉదయం నుంచీ వర్షం కురవక పోయినా మైదానం చిత్తడిగానే ఉంది. అంపైర్లు రెండు సార్లు ఇన్స్పెక్షన్ చేసి ఆట నిర్వహణకు అను వుగా లేకపోవడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

# ఐదుగురితో పాటు ఓ ఆర్టీఎం!



- ఐపీఎల్ ఫ్రాంఛైజీలకు అనుకూలంగా వేలం రూల్స్ముంబయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఆటగాళ్ల మెగా వేలం ముంగిట ఫ్రాంఛైజీలకు అనుకూలంగా నిబంధనలను సడలిస్తున్నారు.ఐదుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే (రిటెన్షన్) అవకాశంతో పాటు వేలంలో మరో ఆటగాడిని తిరిగి సొంతం చేసుకునేందుకు ఓ ఆర్టీఎం (రైట్ టూ మ్యాచ్) కార్డు అందించనుంది. దీంతో ఫ్రాంఛైజీలు గరిష్ఠంగా ఆరుగురు క్రికెటర్లను తిరిగి జట్టులో నిలుపుకునే వీలుంది. నవంబర్ లేదా డిసెంబర్ రెండో వారంలో ఐపీఎల్ 2025 ఆటగాళ్ల వేలం నిర్వహించనున్నారు. ఈ మేరకు వేలం రూల్స్ను బీసీసీఐ, ఐపీఎల్ ఉన్నతాధికారులు రూపొందిస్తున్నారు.అట్టిపెట్టుకునే ఆటగాళ్లలో స్వదేశీ, విదేశీ ఆటగాళ్లపై ఏమైనా ఆంక్షలు ఉంటాయా అనేది తెలియాల్సి ఉంది. ప్రతి ఫ్రాంఛైజీ వేలంలో గరిష్ఠంగా రూ.115-120 కోట్ల ఖర్చు చేసేందుకు పర్సు పరిమితి పెంచనున్నారు. ఆదివారం బెంగళూర్లో ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరిగేందుకు అవకాశం ఉంది. బీసీసీఐ వార్షిక సర్వ సభ్య సమావేశం ముంగిట జరిగే ఈ భేటీలో వేలం రూల్స్కు తుది రూపు ఇవ్వటంతో పాటు ఆ నివేదికను ఏజీఎంకు సమర్పించనున్నారు. గతంలో ముగ్గురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవటం లేదా మూడు ఆర్టీఎం కార్డులు ఇచ్చేవారు. వేలంలో ఫ్రాంఛైజీ పర్సుకు సైతం రూ.90 కోట్ల పరిమితి ఉండేది.




# హార్దిక్‌ను విడుదల చేసి.. ఆ ముగ్గురిని ఉంచుకోండి

ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు టీమిండియా మాజీ క్రికెటర్ అజయ్ జడేజా కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను విడుదల చేయాలని జట్టుకు సలహా ఇచ్చాడు. అవసరమైతే విడుదలైన తర్వాత రైట్ టు మ్యాచ్ కార్డ్ ఉపయోగించి తిరిగి తీసుకోవచ్చని అన్నాడు. కాగా.. సెప్టెంబర్ 28న ఐపీఎల్ రిటెన్షన్‌కు సంబంధించి కొత్త నిబంధనలు వచ్చాయి. ఇందులో ఆర్టీఎం కార్డ్‌లు ఉన్నవారితో సహా 6 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అనుమతి ఇచ్చారు.ముంబై ఇండియన్స్ వద్ద చాలా మంది స్టార్ ప్లేయర్‌లు ఉన్నందున కాస్త రిస్క్ తీసుకోవాల్సి ఉంటుందని అజయ్ జడేజా సూచించారు. ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రాలను కొనసాగించాలని.. పాండ్యాను విడుదల చేయాలని తద్వారా వేలంలో తిరిగి తీసుకోవచ్చని తెలిపారు. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ముగ్గురు ఆటగాళ్లని ముంబై ఖచ్చితంగా రిటైన్ చేస్తుందని జడేజా అన్నారు. ఈ ఆటగాళ్లు వేలంలోకి వెళితే వారిని కొనడం అసాధ్యం.. ముంబై ఇండియన్స్ ఆర్టీఎం కార్డును హార్దిక్ పాండ్యా కోసం ఉపయోగిస్తుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు.ఈసారి ఐపీఎల్‌లో కొత్త నిబంధన ఉంది. ఈ నిబంధనలో ఆర్టీఎం కార్డ్ అమలు తర్వాత.. ఇతర జట్లకు వేలం వేయడానికి మరొక అవకాశం లభిస్తుంది. తమ జట్టులో ఆడిన ఆటగాడు వేలంలో అందుబాటులో ఉంటే అతడిని తిరిగి పొందడానికి ఫ్రాంచైజీలు ఆర్టీఎం కార్డును ఉపయోగించుకోవచ్చు. ఉదాహరణకు ఒక ఆటగాడు వేలంలో రూ. 16 కోట్ల ధర పలికాడని అనుకుందాం. వేలంలో ఏ జట్టు అతడిని కొనుగోలు చేయడానికి ప్రయత్నించినప్పటికీ.. ఆర్టీఎం కార్డుని ఉపయోగించి పాత ఫ్రాంచైజీయే అతడిని దక్కించుకోవచ్చు. అంటే బిడ్డింగ్‌లో గరిష్ఠంగా ఎంత ధర పలికితే అంత ధరకు తిరిగి జట్టులోకి తీసుకోవడం అన్నమాట. ఈ ప్రక్రియలో ఆటగాళ్ల ధర పెరగవచ్చు లేదా తగ్గవొచ్చు. అవకాశాన్ని బట్టి పాత ఫ్రాంచైజీలే తిరిగి దక్కించుకునేందుకు వీలు కల్పిస్తుంది.

# భారత్‌తో టీ20 సిరీస్.. బంగ్లాదేశ్ జట్టు ప్రకటన



త్వరలో భారత్‌తో జరుగబోయే టీ20 సిరీస్ కోసం 15 మంది సభ్యుల బంగ్లాదేశ్ జట్టును ఇవాళ (సెప్టెంబర్ 29) ప్రకటించారు. ఈ జట్టుకు సారథిగా నజ్ముల్ హొస్సేన్ శాంటో నియమితు డయ్యాడు.ఆల్‌రౌండర్ మెహిది హసన్ 14 నెలల విరామం తర్వాత తిరిగి జట్టులోకి వచ్చాడు. లెఫ్ట్ హ్యాండ్ ఓపెనింగ్ బ్యాటర్ పర్వేజ్ హొసేన్, లెఫ్ట్ ఆర్మ్ ఆర్థోడాక్స్ స్పిన్నర్ రకీబుల్ హసన్ జట్టులో?కి ఎంట్రీ ఇచ్చారు. సీనియర్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్ హసన్ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, బంగ్లాతో సిరీస్ కోసం భారత జట్టును నిన్ననే ప్రకటించారు.భారత్‌తో టీ20 సిరీస్‌కు బంగ్లాదేశ్ జట్టు: నజ్ముల్ హొస్సేన్ శాంటో (కెప్టెన్), తంజిద్ హసన్ తమీమ్, పర్వేజ్ హొస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, మహమూద్ ఉల్లా, లిట్టన్ కుమార్ దాస్, జాకెర్ అలీ అనిక్, మెహిదీ హసన్ మిరాజ్, షక్ మహేదీ హసన్, రిషద్ హొసేన్, ముస్తాఫిజుర్ రహ్మాన్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, తంజిమ్ హసన్ సాకిబ్, రకీబుల్ హసన్.**భారత టీ20 జట్టు:** సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్.**భారత్-బంగ్లాదేశ్ టీ20 సిరీస్ షెడ్యూల్..** అక్టోబర్ 6: తొలి టీ20 (గ్వాలియర్)అక్టోబర్ 9: రెండో టీ20 (ఢిల్లీ)అక్టోబర్ 12: మూడో టీ20 (హైదరాబాద్)మూడో స్థానానికి ఎగబాకిన శ్రీలంక.. టాప్‌లోనే భారత్

## అందుకే టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించా: రోహిత్ శర్మ



కుర్రాళ్లకు అవకాశాలు దక్కాలనే అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించానని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. మూడు ఫార్మాట్లు ఆడే సత్తా ఉన్నా..మంచి ఆటగాళ్లకు అవకాశాలు దక్కాలనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పాడు.అంతేకాకుండా టీ20లకు వీడ్కోలు పలికేందుకు అంతకుమించిన సరైన సందర్భం లేదనిపించిందని పేర్కొన్నాడు. అంతేకానీ వయసు పెరిగిందని తప్పుకోలేదని, ఇప్పటికీ మూడు ఫార్మాట్లను సునాయసంగా ఆడగలనని తెలిపాడు.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలకగా.. అతన్ని అనుసరిస్తూ రోహిత్ శర్మ కూడా గుడ్ బై చెప్పాడు. ఆ కాసేపటికే రవీంద్ర జడేజా కూడా టీ20ల నుంచి రిటైర్ అవుతున్నానని తెలిపాడు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతున్న రోహిత్ శర్మ.. కోచ్ గంభీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. గంభీర్ ఎవరికీ తల వంచడని చెప్పుకొచ్చాడు.'టీమిండియా హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పని చేశాడు. ఇప్పుడు గౌతమ్ గంభీర్ ఆ బాధ్యతలు చేపట్టాడు. అయితే గంభీర్ ఎవరికీ తలవంచే మనిషి కాదు. చివరి వరకు పోరాడాలని బలంగా భావిస్తాడు.ప్రస్తుతం భారత క్రికెట్ డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం చాలా బాగుంది. ఒకరికొకరు అండగా ఉంటూ.. స్ఫూర్తి నింపుకోవడంపై దృష్టిసారించారు.టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికేందుకు అదే సరైన సమయమని భావించాను. మూడు ఫార్మాట్లు ఆడగలిగే సత్తా ఉన్నా.. కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలని ఈ నిర్ణయం తీసుకున్నా. వయసు అయిపోయిందని టీ20లకు వీడ్కోలు పలకలేదు. గత 17 ఏళ్లుగా టీ20లు ఆడుతూనే ఉన్నా. మనకు చాలా మంచి ప్లేయర్లు ఉన్నారు. వారికి అవకాశం రావాల్సి ఉంది.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# చరిత్ర సృష్టించిన హ్యారీ బ్రూక్.. కోహ్లీ వరల్డ్ రికార్డ్ బద్దలు!



ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు వన్డేల సిరీస్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగుతున్న బ్రూక్..ఆదివారం జరిగిన చివరి వన్డేలోనూ అదే జోరు కనబర్చాడు. 52 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లతో 72 పరుగులు చేశాడు. ఓపెనర్ బెన్ డక్కెట్(91 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 107)తో కలిసి నాలుగో వికెట్‌కు 132 పరుగులు జోడించాడు.ఈ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో హ్యారీ బ్రూక్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఓ ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లో ఆస్ట్రేలియాపై అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. 5 వన్డేల్లో ఓ సెంచరీతో పాటు రెండు హాఫ్ సెంచరీలు బాదిన హ్యారీ బ్రూక్.. 312 రన్స్ చేశాడు. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ రికార్డును హ్యారీ బ్రూక్ అధిగమించాడు. 2019లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో కోహ్లీ 310 పరుగులు చేశాడు. ఇప్పటి వరకు ఇదే రికార్డ్‌గా ఉండగా.. తాజాగా హ్యారీ బ్రూక్ బద్దలు కొట్టాడు.ఈ జాబితాలో హ్యారీ బ్రూక్(312), కోహ్లీ(310) తర్వాత ధోనీ(285), ఇయాన్ మోర్గాన్(278), బాబర్ ఆజామ్(276) ఉన్నారు. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ తొలి రెండు వన్డేలు ఓడి 0-2తో నిలవగా.. హ్యారీ బ్రూక్ సంచలన బ్యాటింగ్‌తో వరుసగా రెండు విజయాలు అందించాడు. మూడో వన్డేలో 110 పరుగులతో సత్తా చాటిన బ్రూక్.. 46 పరుగులతో ఇంగ్లండ్‌ను గెలిపించాడు. నాలుగో వన్డేలో 58 బంతుల్లో 87 పరుగులు చేసి 186 పరుగుల భారీ విజయాన్ని అందించాడు. చివరి వన్డేలో క్విక్ ఫైర్ నాక్‌తో భారీ స్కోర్ అందించాడు.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 309 పరుగులకు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆరోన్ హార్డీ, ఆడమ్ జంపా, గ్లేన్ మ్యాక్స్‌వెల్ రెండేసి వికెట్లు తీయగా.. ట్రావిస్ హెడ్ 4 వికెట్లు పడగొట్టాడు.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండె విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024




## ఎందుకు నన్ను అలా చూడాలనుకుంటున్నారు..
# నెటిజన్ ప్రశ్నకు మాళవిక షాక్



రజినీకాంత్ నటించిన పేట, ధనుష్ హీరోగా నటించిన మారన్, అలాగే దళపతి విజయ్ హీరోగా వచ్చిన మాస్టర్ లు తమిళ్ తో పాటు తెలుగులోనూ విడుదలై మంచి విజయాన్ని అందుకున్నాయి.దాంతో ఈ చిన్నదానికి మన దగ్గర కూడా క్రేజ్ ఏర్పడింది.ఇండస్ట్రీలో నటనతో పాటు అందంతో ఆకట్టుకుంటున్న భామతో మాళవికామోహన్ ఒకరు. హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకుంది అందాల భామమాళవిక మోహన్. పట్టం పోల్ అనే మలయాళ తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది.ఆ తర్వాత కన్నడ, హిందీ , తమిళ్ భాషల్లో లు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది మాళవిక మోహన్. ఇక ఈ చిన్నది సూపర్ స్టార్ రజినీకాంత్, ధనుష్, దళపతి విజయ్ ల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ వయ్యారి భామ.రజినీకాంత్ నటించిన పేట, ధనుష్ హీరోగా నటించిన మారన్, అలాగే దళపతి విజయ్ హీరోగా వచ్చిన మాస్టర్ లు తమిళ్ తో పాటు తెలుగులోనూ విడుదలై మంచి విజయాన్ని అందుకున్నాయి. దాంతో ఈ చిన్నదానికి మన దగ్గర కూడా క్రేజ్ ఏర్పడింది.ప్రస్తుతం ఈ చిన్నది తెలుగులో బిగ్ ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది. ఇటీవల ప్రభాస్ లో మాళవిక ఛాన్స్ అందుకుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా చేస్తోన్న రాజా సాబ్ లో హీరోయిన్ గా ఎంపికైంది.ఇటీవలే ఈ మూవీ షూటింగ్‌లోనూ జాయిన్ అయ్యింది. ఇదిలా తాజాగా సోషల్ మీడియాలో నెటిజన్స్‌తో ముచ్చటించింది. నెటిజన్స్ అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాదానాలు చెప్పింది. ఓ నెటిజన్ ఘోస్ట్ పాత్రలో మిమ్మల్ని ఎప్పుడు చూస్తాం? అని అడగ్గా.. మరీ అంత స్పెషల్ గా అదుగుతున్నారు. మీరు నన్ను దెయ్యంలా ఎందుకు చూడాలనుకుంటున్నారు.? అని సరదాగా సమాధానం చెప్పింది మాళవిక

## సమంత ధరించిన చేతి వాచ్
# అన్ని రూ.లక్షలా?



చాలాకాలం తర్వాత సమంత మళ్లీ హడావుడి మొదలుపెట్టేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వరుస ఫోటోషూట్స్ షేర్ చేస్తోంది. తను నటించిన సిటాడెల్: హనీ బన్నీ వెబ్ సిరీస్‌ను లండన్‌లో ప్రీమియర్ ప్రదర్శించడమే ఇందుకు కారణం!లండన్‌లో జరిగిన వెబ్ సిరీస్ ప్రీమియర్‌కు సిటాడెల్ ఒరిజినల్ వర్షన్ హీరోయిన్ ప్రియాంక చోప్రాతో పాటు సమంత సైతం హాజరైంది.**వాచ్ ధర..** ఈ సందర్భంగా ఆమె చేతికి ధరించిన వాచ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తన స్టైలిష్ లుక్‌ను రెట్టింపు చేసేలా ఉన్న ఈ వాచ్ ధర తెలిస్తే నోరెళ్లబెట్టడం ఖాయం. లగ్జరీ బ్రాండ్ బల్గరీకి చెందిన ఈ వాచ్ ధర రూ.45.5 లక్షలని తెలుస్తోంది. ఇది విన్న అభిమానులు ముక్కున వేలేసుకుంటున్నారు.**వెబ్ సిరీస్..**సమంత సినిమాల విషయానికి వస్తే.. ఆమె ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ' నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. వరుణ్ ధావన్ ప్రధాన పాత్ర పోషించిన ఈ సిరీస్‌కు రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించారు. అలాగే సామ్ 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది.

# లెజెండరీ హీరోయిన్‌తో తృప్తి డిమ్రి సినిమా..



యానిమల్ సినిమాతో ఓవర్‌నైట్ స్టార్ డమ్ సంపాదించింది ఉత్తారఖండ్ భామ తృప్తి డిమ్రి. హాట్ హాట్‌గా అందాలు ఆరబోస్తూ టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచింది.ఇటీవలే బ్యాడ్ న్యూజ్ సినిమాతో మరో హిట్‌ను ఖాతాలో వేసుకుంది. బడా దర్శకనిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయిన ఈ ముద్దుగుమ్మ మరో భారీ ప్రాజెక్ట్‌కు సంతకం చేసిందన్న వార్త ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.యానిమల్ బ్యూటీ బాలీవుడ్ లెజెండరీ హీరోయిన్ మాధురీ దీక్షిత్ తో సినిమా చేసేందుకు సైన్ చేసిందని బీటౌన్ సర్కిల్ సమాచారం. ఈ చిత్రాన్ని జల్సా అండ్ తుమ్హారీ సులు ఫేం విక్రమ్ మల్హోత్రా డైరెక్ట్ చేయబోతున్నాడు. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఉండబోతున్న ఈ చిత్రంలో మాధురీ దీక్షిత్ తృప్తి డిమ్రి తల్లి పాత్రలో కనిపించనుందట. ఈ ఏడాది చివరలో షూటింగ్ షురూ కానుండగా.. 2025 వేసవి కానుగా విడుదలకు ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.మొత్తానికి వరుస సినిమా సక్సెస్‌లతో జోష్ మీదున్న యానిమల్ భామ ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ అభిమానులు, ఫాలోవర్లు, మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది.

# ధనుష్‌తో డ్రీమ్ ప్రాజెక్ట్.. స్టార్ డైరెక్టర్ కామెంట్స్ వైరల్



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఓ వైపు హీరోగా, మరోవైపు డైరెక్టర్‌గా వరుస సినిమాలు చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ధనుష్ కొత్త సినిమాకు సంబంధించిన వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. స్టార్ డైరెక్టర్ మారి సెల్వరాజ్ ధనుష్‌తో సినిమా చేయబోతున్నాడు. ఈ విషయాన్ని ఓ చిట్‌చాట్‌లో చెప్పాడీ డైరెక్టర్. ధనుష్‌తో చేయబోయే సినిమా నా డ్రీమ్ ప్రాజెక్ట్. హిస్టారికల్ బ్యాక్ డ్రాప్‌లో సినిమా ఉండబోతుంది.ఈ సినిమా పూర్తి చేసేందుకు సుమారు ఏడాదిన్నర సమయం పడుతుందని చెప్పాడు. మొత్తానికి ధనుష్‌ను ఈ సారి వారియర్‌గా చూపించబోతున్నాడంటూ తెగ చర్చ నడుస్తోంది. ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర సినిమా చేస్తున్నాడని తెలిసిందే.ఈ మూవీలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు.ధైర్యవంతులనే అదృష్టం వరిస్తుంది.. అంటూ చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో ధనుష్ నవ్వుతూ కనిపిస్తున్న లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచుతోంది. మరోవైపు ధనుష్ డైరెక్టర్ కమ్ హీరోగా DD4 చేస్తున్నాడు. ఇడ్లీ కడై టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. రాంజానా, అట్రాంగి రే తర్వాత ఆనంద్ ఎల్ రాయ్ డైరెక్షన్‌లో మరో సినిమా చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్.













Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written